# జగనన్న విద్యా దీవెన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- భవిష్యత్ కెరీర్ పరంగా మంచి అవకాశాలు పొందాలి
- విద్యార్థులతో జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా



కాకినాడ నవంబర్ 30 (ప్రభాత వార్త): గొప్ప ఆశయంతో రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న జగనన్న విద్యా దీవెన పథకాన్ని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తు కెరీర్ పరంగా మంచి అవకాశాలు అందిపుచ్చుకోవాలని కాకినాడ జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా విద్యార్థులకు సూచించారు. 2022, జులై-సెప్టెంబర్ త్రైమాసికానికి సంబంధించి జగనన్న విద్యా దీవెన నాలుగో విడత ఫీజు రీయింబర్స్‌మెంట్ మొత్తాన్ని విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమచేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నమయ్య జిల్లా, మదనపల్లెలో బుధవారం ప్రారంభించారు. ఈ నేపథ్యంలో జగనన్న విద్యా దీవెన జిల్లాస్థాయి కార్యక్రమం కాకినాడ కలెక్టరేట్ వివేకానందహాల్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా, జెడ్పీ ఛైర్‌పర్సన్ విప్పర్తి వేణుగోపాలరావు, రాష్ట్ర అయ్యారక కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ ఆవాల రాజేశ్వరి, కుడా ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు హాజరయ్యారు. ముఖ్యమంత్రి బటన్ నొక్కి నేరుగా విద్యార్థుల తల్లుల ఖాతాల్లో ఫీజు మొత్తాన్ని జమచేసిన అనంతరం కలెక్టర్ డా. కృతికా శుక్లా.. ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఫీజు రీయింబర్స్‌మెంట్ మొత్తం మెగా చెక్‌ను విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ జగనన్న విద్యా దీవెన పథకం నాలుగో విడత కింద కాకినాడ జిల్లాలో 48,869 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, క్రిస్టియన్, ముస్లిం మైనారిటీ, కాపు విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ. 29.35 కోట్లు జమవుతున్నట్లు తెలిపారు. ఆర్థిక సమస్యల వల్ల ఎందరో ప్రతిభావంతులైన విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమయ్యే పరిస్థితి గతంలో ఉండేదని.. ఇప్పుడు ఆ పరిస్థితిలో పూర్తిగా మార్పు వచ్చిందన్నారు. జగనన్న విద్యా దీవెన పథకం ద్వారా ఆర్థిక ఇబ్బందుల చింత లేకుండా విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో చదువుకోగలుగుతున్నారని పేర్కొన్నారు. జగనన్న విద్యా దీవెన పథకం ద్వారా చదువుకొని క్యాంపస్ ప్లేస్మెంట్స్‌లో మంచి వేతనాలతో ఉద్యోగాలు పొందుతున్నారని తెలిపారు. నేడు రాష్ట్రంలో ఏ పేద విద్యార్థి చదువుకు పేదరికం అవరోధం కాదని పేర్కొన్నారు. ఫీజు మొత్తాన్ని విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నేరుగా జమ చేయడం.. తల్లిదండ్రులు ఫీజును కాలేజీల్లో చెల్లించడం వల్ల తమ పిల్లల చదువు గురించి, కళాశాలలో సౌకర్యాలు గురించి తెలుసుకునే అవకాశం తల్లిదండ్రులకు లభించిందని.. దీంతో కళాశాలల్లో జవాబుదారీతనం పెరిగిందని కలెక్టర్ కృతికా శుక్లా పేర్కొన్నారు. కార్యక్రమం సందర్భంగా కలెక్టర్.. విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి జె.రంగలక్ష్మీదేవి, జిల్లాలోని వివిధ ప్రాంతాల విద్యార్థులు, తల్లిదండ్రులు హాజరయ్యారు.

# రూ.35 లక్షలతో నూతన భవన నిర్మాణం



కాకినాడ నవంబర్ 30 (ప్రభాత వార్త): కాకినాడ అర్బన్ తహశీల్దార్ నూతన భవన నిర్మాణ కార్యాలయాన్ని రూ.35 లక్షలతో నిర్మిస్తున్నట్లు ప్రభుత్వ విప్ నర్సాపురం ఎమ్మెల్యే పుదునూరి ప్రసాద్‌రాజు, కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. బుధవారం కాకినాడ అర్బన్ తహశీల్దార్ కార్యాలయం వెనక నూతన భవనానికి శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ద్వారంపూడి మాట్లాడుతూ ... ఎమ్మెల్యే నిధులనుండి రూ.35 లక్షలతో కొత్త భవనాన్ని నిర్మిస్తున్నామన్నారు. బ్రిటిష్ కాలం నాటి పాత భవనాన్ని యధావిధిగా అలాగే వదిలేసి వెనుక ఉన్న ఖాళీ స్థలంలో ఈ భవన నిర్మాణం చేపడతామని, త్వరలోనే ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి, జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్ల, అర్బన్ తహసిల్దార్ సతీష్, స్మార్ట్ సిటీ ఎస్సీ సత్య కుమారి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మాలల ఆత్మీయ సమ్మేళనం




కొత్తపేట నవంబర్ 30 (ప్రభాత వార్త):మండలంలోని పలివెల లో మాలల ఆత్మీయ సమ్మేళనం దళిత నాయకులు గొల్లపల్లి డేవిడ్ రాజ్ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డి.బి.లోక్,జంగా బాబురావు,ఇసుకపట్ల రఘుబాబు లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితులు రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. పాత బస్టాండ్ సెంటర్ లో అంబేద్కర్ విగ్రహానికి దళిత నాయకులు పూలు మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం బాణాసంచా కాల్పులతో దళితులు భారీ ర్యాలీగా బయలుదేరి మాలల ఆత్మీయ సమ్మేళన సభకు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గూడపాటి రమాదేవి ప్రవీణ్,నెల్లి లక్ష్మీపతి,పల్లికొండ సుధీర్ కుమార్,మోర్తా వెంకటేశ్వరరావు,జక్కాల అరుణ్ కుమార్,సరేళ్ళ రామకృష్ణ,మాగాపు బాలకృష్ణ, మాగాపు చక్రవర్తి,వై.వి,యడ్ల కృష్ణమూర్తి దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.



తూర్పుగోదావరి
కాకినాడ. కోనసీమ.
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

# కళల పరిరక్షణ అందరిబాధ్యత

## సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి రోజా





రాజమహేంద్రవరం నవంబర్ 30 (ప్రభాత వార్త): సంస్కృతి, సంప్రదాయాలు, కళలను పరిరక్షించుకోవడం మన అందరి భాద్యత అని పర్యాటక, సాంస్కృతిక వ్యవహారాల శాఖ మంత్రి ఆర్‌కె.రోజా అన్నారు. మంగళవారం ఆనం కళాకేంద్రంలో మూడు రోజులు పాటు జరిగే 'జగనన్న స్వర్ణోత్సవ సాంస్కృతిక సంబరాలు' జోనల్ స్థాయి కార్యక్రమాలను నిర్వహించారు. దీనికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకల్ని ప్రారంభించారు. హోం మంత్రి తానేటి వనిత, పౌరసరఫరాలు శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, ఎంపి భరత్‌రామ్, మహిళా కమిషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ, రుడా చైర్మన్ ఎం.షర్మిళారెడ్డి, ఎంఎల్‌ఎలు జక్కంపూడి రాజా, కురసాల కన్నబాబు, సాంస్కృతిక శాఖ చైర్మన్ వంగపండు ఉష, మున్సిపల్ కమిషనర్ కె.దినేష్ కుమార్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి రోజా మాట్లాడుతూ సాంస్కృతిక రాజధాని అయిన రాజమహేంద్రవరంలో జగనన్న స్వర్ణోత్సవ సంబరాలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. నాలుగు జోన్లగా ఉత్సవాలు నిర్వహిస్తున్నా మన్నారు. ఇప్పటికే తిరుపతి, గుంటూరు పట్టణాల్లో జరుపుకోగా, నేడు రాజమహేంద్రవరంలో జరుపుకుంటు న్నామన్నారు. ఈ వేడుకల్లో ప్రత్యక్షంగా పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ నగరంలో ఎంతో మంది కవులు కళాకారులు, సంఘ సంస్కర్తలు జన్మించారన్నారు. తెలుగు భాషకు అంకురార్పణ చేసిన ఆదికవి నన్నయ్య ఈ ప్రాంతం వారే కావడం గర్వకారణమన్నారు. గోదావరి భాషకు ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉందన్నారు. సినీరంగంలో ఎంతో మంది కళాకారులు అల్లు రామలింగయ్య నుంచి ఆలీ, మెగాస్టార్ చిరంజీవి నుంచి రెబల్ స్టార్ కష్ణంరాజు వరకు ఎస్‌వి.రంగారావు నుంచి గిన్నీసు బుక్‌లో నమోదైన దర్శకరత్న దాసరి నారాయణరావు, జయప్రద, భానుప్రియ ఈ గోదావరి ప్రాంతం నుంచి వచ్చిన వారేనని పేర్కొన్నారు. పేద , ఔత్సాహిక కళాకారులను గుర్తించడం కోసం ఇటువంటి కార్యక్రమాలు చేస్తుంటే కొంత మంది వీటినీ విమర్శించడం శోచనీయమన్నారు. ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. దేశంలో ప్రధానితో పాటు అన్నిప్రాంతాల వారు రాష్ట్రం వైపు చూసే విధంగా సిఎం జగన్ పాలన అందిస్తున్నారన్నారు. హోం మంత్రి వనిత మాట్లాడుతూ, సాంస్కృతిక శాఖా మంత్రిగా రోజా తనదైన ముద్రతో సమర్థవంతంగా పనిచేస్తున్నారన్నారు. పేదరికంలో భాదపడుతున్న కళాకారులకు జగన్ చేదోడువాదోడుగా ఉంటుందన్నారు. మంత్రి కారుమూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలోని అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు. ఇటువంటి కార్యక్రమాల వల్ల కళాకారులకు ప్రోత్సాహం లభిస్తుందన్నారు. ఎంపీ భరత్‌రామ్ మాట్లాడుతూ అంబేద్కర్ కోరిన విధంగా సమసమాజ స్థాపన కోసం పేదరికమే అర్హతగా కులమతాలకతీతంగా జగన్ సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. ఘన చరిత్ర కలిగిన రాజమహేంద్రవరంలో ఇలాంటి సంబరాలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉండటమే కాకుండా, ఇటువంటి సాంస్కృతిక సంబరాలు నిర్వహిస్తు కళాకారులను, కళలను, సాహిత్యాన్ని ప్రోత్సహించడం గొప్ప విషయమన్నారు. ఎంఎల్‌ఎ కురసాల కన్నబాబు మాట్లాడుతూ సిఎం అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. గోదావరి జిల్లా చరిత్రను ఇనుమడింప చేసే విధంగా మ్యూజియంను ఏర్పాటు చేసి పర్యాటక రంగాన్ని అభివద్ధి చేయాలని మంత్రిని కోరారు. రాజానగరం ఎంఎల్‌ఎ రాజా మాట్లాడుతూ కళాకారులను ప్రభుత్వం అన్నివిధాల ప్రోత్సహిస్తుందన్నారు. వివిధ ప్రాంతాల్లోని కళాకారులను ఒకే వేదికపైకి తీసుకురావడం అభినందనీయమన్నారు. అనంతరం రుడా చైర్మన్ షర్మిళారెడ్డి, మున్సిపల్ కమిషనర్ కె.దినేష్‌కుమార్ మాట్లాడారు. సాంస్కృతిక వ్యవహారాల శాఖ చైర్మన్ వంగపండు ఉష తన దైన శైలిలో 'ఏంపిల్లా ఎల్దామొస్తవా" అంటూ ఆలపించిన గేయం ఆహుతులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక వ్యవహారాల శాఖ డైరెక్టర్ మల్లికార్జునరావు, సంగీత కళాశాల ప్రిన్సిపల్ ఎం.కృష్ణమోహన్, నాట్యాచారుడు పి.శ్రీనివాసశర్మ, కళాకారులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి వారి పడిపూజ కార్యక్రమం



కొత్తపేట నవంబర్ 30 ప్రభాతవార్త : అయ్యప్ప స్వాములు పడిపూజ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. కొత్తపేట మండలం వాడపాలెం శివారు తోట్లపాలెం జక్కంశెట్టి అనంతలక్ష్మి సత్యవతి నాగమల్లి వెంకటేశ్వరరావు దంపతులు అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి వారి పడిపూజ జరుపుకున్నారు. ముందుగా అర్చక స్వాములు వినాయకుని పూజ నిర్వహించి తరువాత శాస్త్ర యుక్తముగా అయ్యప్ప స్వామి వారి పడిపూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో స్వామి వారిని పూజించారు. పూజా కార్యక్రమంలో గురుస్వామి పల్లంశెట్టి గ్రామ సర్పంచ్కుడిపూడి రామలక్ష్మి, పురోహితులు కోట భద్రరావు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజ అనంతరం స్వామి వారిప్రసాదము లు స్వీకరించారు.



# రాజమహేంద్రవరంలో బిజెపి ముఖ్య నేతల భేటీ - ముఖ్య నేతలతో కీలక సమావేశం

రాజమహేంద్రవరం సిటీ, నవంబర్ 30, ప్రభాతవార్త : బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోమ వీర్రాజు అధ్యక్షతన బిజెపి ముఖ్య నేతలు భేటీ అయ్యారు.ముఖ్య నేతలతో కీలక సమావేశం నిర్వహించారు. అఖిలభారత సహ సంఘటన ప్రధాన కార్యదర్శి శివ ప్రకాష్ జి బిజెపి రాష్ట్రంలో సంస్థ గతంగా పటిష్టతపై మార్గదర్శనం చేశారు. బిజెపి ఏపీ ఇన్చార్జి, కేంద్రమంత్రి మురళీధరన్ కీలక సమావేశంలో ప్రసంగించారు.ఏలూరులో నిర్వహించిన బీసీ సామాజిక చైతన్య సభ, ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో సంపర్క్ అభియాన్, ప్రజా పోరు సభల కార్యక్రమాలు విజయవంతమయ్యాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏపీ బీజేపీ నేతలను ఆయన అభినందించారు. బిజెపి పటిష్టతకు తీసుకున్న చర్యలను బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు సోదాహరణంగా ప్రస్తావించారు.ఈ సమావేశంలో రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి మధుకర్ జి, ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



విష్ణువర్ధన్రెడ్డి,వేటుకూరి సూర్యనారాయణ రాజు, బిట్ర శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కాట్రావులపల్లి షష్టి వేడుకల్లో జూదం జోరు

జగ్గంపేట (గండేపల్లి): నవంబర్ 29 ప్రభాతవార్త : జగ్గంపేట మండలం కాట్రావులపల్లి శ్రీ వల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి 18 వ వార్షికోత్సవం పురస్కరించుకుని జూదం జోరు పోలీసుల కను సన్నలలో జరిగింది. రాత్రి 8 గంటల నుండి గుండాట, పేకాట, డిజె డాన్స్ లతో విచ్చలవిడిగా యువకులు కేరింతలతో సంబరాలు నిర్వహించుకున్నారు. ఇంత జరుగుతున్న పోలీసులు ఏమి చేయలేక చోద్యం చూస్తున్నారని పలువురు ఆరోపించారు.



# కుక్కల దాడుల్లో 20 గొర్రెలు మృతి

లింగపాలెం ప్రభాతవార్త నవంబర్ 30.... లింగపాలెం మండలం పుప్పాల వారి గూడెం ,గొల్లగూడెం లో బుధవారం రాత్రి 3 గంటల సమయంలో కుక్కలు గ్రామం మధ్యలో ఉన్న గొర్రెల దొడ్డ పై దాడి చేసి 20 పెద్ద గొర్రెలు చనిపోయాయి ఆ గొర్రెల కాపరికి రెండు లక్షల నష్టం జరుగుతుందని గొర్రెల కాపరి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వారు గుర్తించి కుక్కల పై చర్య తీసుకోవాలని ఆ గొర్రెల కాపరిని ఆదుకోవాలని కోరుతున్నారు




## ఇండియన్ క్రిస్టియన్ కౌన్సిల్ అధ్యక్షులు మోజెస్ బాబుకి మాతృవియోగం

కోరుకొండ నవంబర్ 30 (ప్రభాతవార్త) కోరుకొండ మండల యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ ఫౌండర్ డాక్టర్ కోడి మోజెస్ బాబు తల్లి లిల్లీ సుభాషిని బుధవారం స్వర్గస్తులయ్యారు. మాతృవియోగం చెందిన ఇండియన్ క్రిస్టియన్ కౌన్సిల్ అధ్యక్షులు మోజెస్ బాబు,వారి కుటుంబ సభ్యులుదిగ్భ్రాంతికి గురయ్యారు. వారి ఆత్మకు శాంతి కలగాలని చర్చ్ఆఫ్ క్రైస్ట్ సంఘ సభ్యులు అందరూ ప్రార్థనలు చేశారు. పలువురు రాజకీయ నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చేకూర్చారు.



## అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందజేయాలి: జిల్లా కలెక్టర్ ప్రశాంతి

కాళ్ళ.నవంబరు. 30, (ప్రభాతవార్త) : సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించడంతో పాటు, అర్హులైన ప్రతి లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి పి. ప్రశాంతి ఆదేశించారు. మండలంలోని బొండాడ సచివాలయాన్ని జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేస్తూ ప్రజలకు నిత్యం అందుబాటులో వుండి, ప్రజలు సంతృప్తి చెందేలా మెరుగైన సేవలు అందించాలన్నారు. సచివాలయానికి వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా సిబ్బంది ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలన్నారు. ప్రజల నుంచి అందిన అర్జీలు నిర్ణీత గడువులోగా పరిష్కరించి బియాండ్ ఎస్.ఎల్.ఏలోకి వెళ్లకుండా చూడాలన్నారు. సచివాలయ పరిధిలో ప్రతి రోజు ఎన్ని అర్జీలు వస్తున్నాయి, వచ్చిన అర్జీల్లో ఎన్ని పరిష్కరించారు. ఎన్ని బియాండ్ ఎస్.ఎల్.ఎలో వున్నాయి అని జిల్లా కలెక్టరు సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటిస్తూ పౌర సేవలను విస్తృతంగా అమలు చేసి ప్రజల నుంచి అందిన దరఖాస్తులను నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలన్నారు. సచివాలయం రికార్డులను, అటెండెన్స్ రిజిస్టర్ ను క్షుణ్ణంగా జిల్లా కలెక్టరు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో యం పి డి వో జి.స్వాతి, గ్రామ సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీ లాండ్స్ పనులు త్వరగా మొదలు పెట్టండి కాంగ్రెస్ ప్రెసిడెంట్ అర్ధాని

యానాం నవంబర్ 30, ప్రభాత వార్త: యానం నియోజకవర్గం ఎంపీ నిధుల ద్వారా పనులు త్వరగా మొదలుపెట్టి పూర్తి చేయాలని యానాం కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ అర్ధాని దినేష్ ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ మేడిశెట్టి రామలింగేశ్వర రావు కోరారు. పుదుచ్చేరి ఎంపీ వైద్యులింగం యానాం లోని పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించారు. కనకాల పేటలోని ధనలక్ష్మి నగర్ లో రోడ్లకు 20 లక్షల రూపాయలు, సావిత్రి నగర్ లోని స్మశాన వాటికకు 20 లక్షల రూపాయలు నిధులు కేటాయించారు. నిధులు కేటాయించి నెలలు కావస్తున్న పనులు ప్రారంభించక పోవడానికి కారణం ఏమిటని ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ రామలింగేశ్వరవుని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ రామలింగేశ్వర రావు మాట్లాడుతూ టెండర్ దగ్గించుకున్న కాంట్రాక్టర్ పనులు మొదలు పెట్టకుండా కాలయాపన చేస్తున్నాడని టెండర్ క్యాన్సిల్ చేసి కొత్త టెండర్ పిలుస్తామనితెలియజేశారు.



## శ్రీ బాల బాలాజీ హుండీ ఆదాయం రూ.29లక్షల రెండు వేలు



మామిడికుదురు. నవంబర్30 ప్రభాతవార్త : అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ హుండీ ల ఆదాయాన్ని బుధవారం లెక్కించగా 32 రోజులకు గాను హుండీల ఆదాయం రూ. 28,01,029 లు,అన్నదానం హుండీ ద్వారా రూ. 1,01,758 లు,వెరసి మొత్తం ఆదాయం రూ. 29,02,787లు వచ్చినట్టు ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎం.కె.టి.నాగవరప్రసాద్ తెలిపారు. ఈ ఆదాయం తోపాటు బంగారం 11గ్రాముల 900 మిల్లీ గ్రాములు, వెండి 149 గ్రాముల 500 మిల్లీ గ్రాములు సమకూరినట్టు నాగవరప్రసాద్ తెలిపారు. ఈ హుండీల లెక్కింపు కార్యక్రమంలో మందపల్లి ఆలయ కార్యనిర్వాహణాధికారి సింగం రాధ, ధర్మకర్తల మండలి చైర్మన్ చిట్టూరి రామకృష్ణ, సభ్యులు చిట్టాల సత్తిబాబు, గూటం శ్రీను, కొమ్ముల సూరిబాబు, ఆలయ ఉప ప్రధాన అర్చకులు మద్దాలి తిరుమల సింగరాచార్యులు, పి.ఏ.సి.ఎస్.చైర్మన్ గెడ్డం కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## అనపర్తి విద్యా దీవెన పథకాన్ని లాంచ్ చేసిన శాసనసభ్యులు

అనపర్తి నవంబర్ 30 ప్రభాతవార్త : అనపర్తి జిబిఆర్ కాలేజీలో జగనన్న విద్యా దీవెన లాంచింగ్ కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అనపర్తి శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి . అనంతరం నియోజకవర్గంలో విద్యా దీవెన పథకాన్ని లాంచ్ చేసారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు వారు మాట్లాడుతూ ఈ రోజున విద్యా దీవెన పథకం కింద 2 కోట్ల 29 లక్షల 61 వేల రూపాయలను విద్యార్థుల తల్లుల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని జగనన్న విద్యాదీవెనతో పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ క్రమం తప్పకుండా ఏ త్రైమాసిక ఫీజు ఆ త్రైమాసికం అయిన వెంటనే చెల్లించడం జరుగుతుందని కుటుంబంలో ఎంత మంది పిల్లలుంటే అంత మందికీ జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన పథకాలు వర్తిస్తాయని తెలియజేశారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత గతంలో ఎన్నడూ లేని విధంగా విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా మొట్టమొదటిగా ఫీజు రియంబర్స్మెంట్ అనే పథకాన్ని ప్రవేశపెట్టి పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించారని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదవారికి అనేక సంక్షేమ పథకాలు అమలుపరిస్తున్నారని అర్హత ఉన్న వారికి ఇళ్ల స్థలాలు, ఇల్లు నిర్మించుకోవడానికి ఆర్థిక సహాయం చేయడం జరుగుతుందని తెలియజేశారు. అదేవిధంగా దేశంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్య శ్రీ ని మొట్టమొదటిగా ప్రవేశపెట్టారని కానీ టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దానిని నిర్వీర్యం చేయడం జరిగిందని కానీ జగన్మోహన్ రెడ్డి సీఎం అయిన తర్వాత 3 వేల జబ్బులకు ఆరోగ్య శ్రీ లో ఉచితంగా వైద్యం చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, ఎంపీపీ అంసూరి సూర్యనారాయణ (బుజ్జి), రాష్ట్ర బట్ట రాజు కార్పొరేషన్ డైరెక్టర్ షణ్ముఖ చిట్టి రాజు, ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఆఫీసర్ స్వాతి, ఎండిఓ నరసింహమూర్తి, పెదపూడి వైస్ ఎంపీపీ ద్వారంపూడి వెంకటరెడ్డి (చింతపండు), జిబిఆర్ కాలేజీ ప్రిన్సిపల్స్ అబ్బాయిరెడ్డి, స్వామి, మరియు తదితరులు పాల్గొన్నారు.




## జగన్నన్న కోలనిలో శంకుస్థాపనలు

బిక్కవోలు ప్రభాత వార్త నవంబర్30 :బిక్కవోలు మండలం బలభద్రపురం లో ప్రభుత్వం కేటాయించిన జగనన్న కోలనిలో సోమవారం ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి లబ్ధిదారులకు అవగాహన సదస్సు నిర్వహించిన విషయం విదితమే. దానితో ఈరోజు అనగా బుధవారం సుమారు 50 మంది లబ్ధిదారులు తమ భూమి లో శంకుస్థాపన కార్యక్రమంలు జరిపించుకొన్నారు.సుమారు735 మంది లబ్ధిదారులలో చాలా మంది పేదవారు కనీసం పునాది కూడా నిర్మించుకోలేని పరిస్థితుల్లో ఉన్నామని గ్రామ నాయకులకు విన్నవించుకున్నారు. ప్రభుత్వం చేసే సాయం మీదే వారి గృహ నిర్మాణం ఆధారపడి ఉంటుందని లబ్ధిదారులకు త్వరగా ప్రభుత్వ సహాయం అందేలా చేస్తానని వైస్సార్సీపీ పార్టీ లబ్ధిదారులకు అండగా ఉంటుందని ఎంపీటీసీ చిన్నం వీర రాఘవ రెడ్డి హామీ ఇచ్చారు.ఆయన హామీ మేరకు చాలా మంది గృహ నిర్మాణానికి ముందుకు వస్తున్నారు. కొంతమంది నాయకులు గృహ నిర్మాణం చేపట్టక పోతే పట్టాలు రద్దు చేస్తామని ప్రచారం చెయ్యడం పై లబ్ధిదారులు ఆందోళన కు గురి అవుతున్నారని అటువంటివి ఏమీ జరగవు అని ముఖ్యమంత్రి లబ్ధిదారులకు పట్టా ఇచ్చి భరోసా కల్పించారని తమ ఆర్థిక పరిస్థితి ని బట్టి కనీసం పునాది నిర్మాణమైన చేసుకుంటే బాగుంటుందని ఆయన తెలిపారు ఈ రోజు జరిగిన శంకుస్థాపన కార్యక్రమము లలో ఎంపీటీసీ చిన్నం వీర రాఘవ రెడ్డి,వైస్సార్సీపీ నాయకులు మల్లిడి వీర రాఘవ రెడ్డి అలియాస్ చిన్న చంటి తదితరులు పాల్గొన్నారు.



## "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" ద్వారా వైసీపీ మోసాలు ప్రజలకు వివరించాలి.

### - కొత్తపేట టిడిపి ఇంచార్జి బండారు సత్యనందరావు

రావులపాలెం, నవంబరు 30 (ప్రభాతవార్త) : రాష్ట్రంలో ప్రభుత్వ విధ్వంసకర వైఖరిని, వైఫల్యాలను ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్త ప్రజలుకు వివరించాలని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావు కోరారు. రావులపాలెం టిడిపి కార్యాలయం వద్ద బుధవారం మూడవ క్లస్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బండారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న అవస్థలు దృష్ట్యా టిడిపి తలపెట్టిన "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" అనే కార్యక్రమం ప్రతి గ్రామంలో నిర్వహించి వైసీపీ చేస్తున్న మోసాలు ప్రజలకు తెలిసేలా వివరించాలని సూచించారు, అనంతరం కార్యక్రమం యొక్క గ్రామాల పర్యటన, షెడ్యూల్ ను వివరించారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు గుత్తులు పట్టాభి రామారావు, క్లస్టర్ ఇంచార్జి సతీష్ రాజు, యూనిట్ ఇన్చార్జిలు చింతా శ్రీరామరెడ్డి, దాట్లరాకేశ్ వర్మ, జక్కంపూడి బాలాజీ, కోట రమాదుర్గ, కోట వెంకటేశ్వరరావు, బూత్ కన్వీనర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.



## గురజాడ వర్ధంతి సందర్భంగా నివాళులు

బిక్కవోలు ప్రభాత వార్త నవంబర్30 : మహాకవి గురజాడ అప్పారావు వర్ధంతి ని పురస్కరించుకుని కుంకుదురు హై స్కూల్ లో ఆయన వర్ధంతి సభ నిర్వహించి ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. దేశమును ప్రేమించుమన్నా, మంచి అన్నది పెంచుమన్నా అంటూ స్వాతంత్ర్య కాంక్షను తన రచనల ద్వారా ప్రేరేపించిన మహాకవి గురజాడ అప్పారావు అని కొంకుదురు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొవ్వూరి అమ్మిరెడ్డి అన్నారు. అప్పారావు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అప్పారావు మరణించి నేటికి 107 సంవత్సరాలు అయినప్పటికీ పాఠకులపై ఆయన రచనల ప్రభావం ఎప్పటికీ అజరామరమని, భావి తరాలకు స్పూర్తిదాయకమని ఆయన అన్నారు. అంతేకాకుండా ఆయన రచించిన కన్యాశుల్కం నాటకం సాహితీలోకంలో ఒక ప్రత్యేకమైన స్థానం పొందడమే కాక, ప్రజల హృదయాలలో ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచి ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట రామారెడ్డి, ఈశ్వరరెడ్డి, అప్పారావు, వలీషా, వాణీసులోచన, దుర్గాప్రసాద్, శిరీష, జ్యోతి విద్యార్థులు పాల్గొన్నారు.



# యూనియన్ పటిష్టతకు పాటుపడాలి



తాళ్ళపూడి నవంబర్ 30 (ప్రభాతవార్త): తాళ్లపూడి లో నూతనం గా ఏర్పడిన ఫోటోగ్రాఫర్స్ మరియు వీడియో గ్రాఫర్స్ కార్యవర్గం సంఘ పటిష్టతకు పాటుపడాలని పలువురు వక్త లు కోరారు. ఇటీవల లూయిస్ డాగ్ రే ఫోటోగ్రాఫర్స్ సంక్షేమ సంఘ నూతన కార్యవర్గం ఏర్పాటు అయింది. బుధవారం ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా ఫోటోగ్రాఫర్స్ యూనియన్ అధ్యక్షులు గెల్లారాజు అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. యూనియన్ కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహించుకుంటూ సంఘ సభ్యుల ఆర్థికోన్నతికి, సంక్షేమానికి, సేవా కార్యక్రమాలు కి పాటుపడాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. జయ ధ్వని ఎడిటర్ పరస రాధాకృష్ణ వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఈ కార్యక్రమం లో పశ్చిమగోదావరి జిల్లా ఫోటో గ్రాఫర్స్ సంఘ అధ్యక్షులు భాషా నూతన కార్యవర్గం తో ప్రమాణస్వీకారాన్ని చేయించారు. సంఘ గౌరవ అధ్యక్షులుగా అప్పన రాజా, అధ్యక్షునిగా పసలపూడి ఆశీర్వాదం, కార్యదర్శి గా పోతుల గిరిష్, ఉపాధ్యక్షులుగా తాటిపూడి బాపిరాజు, సహా కార్యదర్శి గా హరి కృష్ణ, కోశాధికారి గా పి. రామారావు సహా 10 మంది కార్యవర్గ సభ్యులు ప్రమాన స్వీకారం చేశారు . అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాజమండ్రి శివరాం కలర్ ల్యాబ్ ప్రతినిధి పి .అవినాష్ తో సహా అతిధులు, ఏ.ఎస్.ఓ . జోడాల వెంకట్ , వివిధ సంఘాల ప్రతినిధులు శ్యామ్ బాబు, పోకల రవి, శ్రీరామ్, ప్రతాప్, తదితరులు ను ఘనంగా సత్కరించారు.

# రెచ్చిపోతున్న మట్టి మాఫియా...

కొత్తపేట నవంబర్ 30 (ప్రభాత వార్త) : మండల పరిధిలో మందపల్లి, కేదార్లంక, నారాయణలంక గ్రామాలలో రాత్రి పగలు తేడా లేకుండా మట్టి నీ కొల్లగొడుతున్నారని స్థానికులు ఆరోపన,లంక గ్రామాలలో రైతులకు కాసులు ఎరవేసి మట్టిని ఇటుక బట్టీలకు అధిక రేట్లకు తరలిస్తున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా పొలాలలో మెరక సాకు చూపిస్తూ నదీ పరివాహ ప్రాంతాలలో అక్రమంగా మట్టి తవ్వకాలను ఇష్టారాజ్యంగా జరుపుతున్నారు. పలుసార్లు గ్రామస్తులు స్థానికులు నదీ గర్భంలో కలిసిపోతాయని, ప్రజా ప్రతినిధులు,అధికారులు వద్ద మొరపెట్టిన పట్టించుకునే నాధుడే కొరువయ్యారని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదేవిధంగా మట్టి మాఫియా కొనసాగితే నది పరివాహ గ్రామాలు కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడుతుందని. దీని నుంచి తదితర అధికారులు స్పందించి రక్షణ కల్పించాలని స్థానికులు కోరుకుంటున్నారు. ఈ నెలలో అక్రమంగా మట్టి తవ్వకాలు జరుగుతున్న ప్రదేశంలో



రాజమహేంద్రవరం విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు వచ్చి మూడు లారీలు ఒక జెసిబి సీజ్ చేసిన మట్టి మాఫియా ఆగడం లేదు. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు లారీ జెసిబి సీజ్ వరకు స్థానిక అధికారులు ఏటువంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు దారితీస్తుంది. ఇప్పటికైనా స్థానిక అధికారులు దీనిపై స్పందించి తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు

# జగనన్న విద్యాదీవెన చెక్కులు పంపిణీలో పార్టీ నాయకుల ప్రమేయమేల?

## ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్డు, సోదరుడు జోక్యం..



అంబాజీపేట, నవంబర్ 30, ప్రభాతవార్త : ప్రభుత్వ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులను విస్మరించి, అత్యుత్సాహం ప్రదర్శించిన వైసీపీ నాయకులు అబాసు పాలయ్యారు. జగనన్న విద్యాదీవెన చెక్కులు పంపిణీ నియోజకవర్గ కార్యక్రమాన్ని అంబాజీపేటలో ఎస్.ఎన్.ఎం. కళాశాలలో బుధవారం నిర్వహించారు. నియోజవర్గ పరిధిలోని అంబాజీపేట, అయినవిల్లి, పి.గన్నవరం, మామిడికుదురు మండలాలకు చెందిన 6,822 విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాలలో వేసేందుకు రూ. 4.52 కోట్ల పైగా జగనన్న విద్యా దీవెన పథకం నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. కోట్ల రూపాయలలో విడుదల చేసిన నిధులను ఎమ్మెల్యే పంపిణీ చేయాల్సి ఉండగా, ఆయన హాజరు కాకపోవడంతో పాటు స్థానిక మండల ప్రజా ప్రతినిధులను విస్మరించి ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు పంపిణీ చేయడంతో పలువురుని విస్మయానికి గురిచేసింది. ప్రభుత్వ కార్యక్రమాలలో ప్రజాప్రతినిధుల కుటుంబ సభ్యుల జోక్యం ఉండకూడదని ప్రభుత్వం నిబంధనలు విధించినా, ప్రభుత్వ ఆదేశాలను బేఖాతర చేసి విద్యా దీవెన చెక్కును పి. గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు కుమార్డు కొండేటి వికాస్ బాబు, సోదరుడు కొండేటి వెంకటేశ్వరరావులు పంపిణీ చేయడంపై పలు విమర్శలకు తావిస్తోంది. నియోజకవర్గస్థాయిలో జరిగే ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొనేందుకు స్థానిక శాసన సభ్యులు అందుబాటులో లేకపోతే కార్యక్రమాన్ని వాయిదా వేసుకోవాలని, లేకుంటే స్థానిక ప్రజాప్రతినిధులతో నిర్వహించాలని, అలా కాకుండా ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు చెక్కును పంపిణీ చేయడంతో ఎమ్మెల్యే సొంత నిధులను పంపిణీ చేస్తున్నట్లుగా ఉందని పలువురు బాహాటంగా విమర్శిస్తున్నారు. ఇంత జరుగుతున్నా అక్కడే ఉన్న సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా అధికారి పట్టించుకోకపోవడం గమనార్హం. అలాగే పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ, జడ్పిటిసి సభ్యురాలు పాల్గొన్నా, వారిని చెరొక వైపు పెట్టి ఎమ్మెల్యే కుటుంబ సభ్యులే చెక్కును పంపిణీ చేయడంపై పలువురు విమర్శిస్తున్నారు. ఇది ఇలా ఉండగా నియోజవర్గానికి సంబంధించిన అధికార కార్యక్రమాన్ని మాచవరం గ్రామపంచాయతీ పరిధిలోని అంబాజీపేటలో నిర్వహించినా, స్థానిక సర్పంచి నాగాబత్తుల శాంతకుమారిని ఆహ్వానించకపోవడంతో సాంఘిక సంక్షేమ శాఖ అధికారులపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.తరచూ ప్రభుత్వ కార్యక్రమాలకు పిలవకుండా తనను విస్మరిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రోటోకాల్ ఉల్లంగించి తనను ప్రభుత్వ కార్యక్రమానికి ఆహ్వానించకుండా అవమానించిన సంబంధిత శాఖాధికారులపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తానని శాంతకుమారి తెలిపారు.

# ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే పంచాయతీల విధి..

## డిపిఓ కృష్ణకుమారి..

అంబాజీపేట, నవంబర్ 30, ప్రభాతవార్త : తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్తు వంటి మెరుగైన సేవలు అందించడమే గ్రామ పంచాయతీల విధి అని డీపీవో జిల్లా పంచాయతీ అధికారిణి పి.కృష్ణకుమారి అన్నారు. మండలంలోని పుల్లేటికుర్రు గ్రామ పంచాయతీ పరిధిలో వాటర్ పైపు లైన్ నిర్మాణ పనులపై సర్పంచ్ జల్లి బాలరాజు ఫిర్యాదు చేయడంతో వ్యాఘేశ్వరంలో పైపులైన్ల పనితీరును పరిశీలించేందుకు డీపీఓ కృష్ణకుమారి బుధవారం వచ్చారు. ఈ సందర్భంగా కృష్ణకుమారి మాట్లాడుతూ గ్రామ ప్రత్యేకాధికారి పాలనలో మార్కెట్ పాలెంలో ఉన్న వాటర్ ట్యాంక్ నుండి పైపు లైన్లు నిర్మించకుండా వదిలేశారని దానికి సంబంధించి డబ్బులు డ్రా చేశారని సర్పంచ్ బాలరాజు పిర్యాదు చేశారన్నారు. రహదారి విస్తరణ పనులు జరిగే సమయంలో పైపు లైన్లు వేయకుండా వదిలేసి నిర్మించలేదన్నారు. పైపులైన్ నిర్మాణ పనులు పూర్తిచేయకపోతే సంబంధిత కాంట్రాక్టర్కు నోటీసులు జారీ చేస్తామని, అప్పటి ప్రత్యేకాధికారిపై ఉన్నతాధికారులకు పిర్యాదు చేస్తామన్నారు. గ్రామంలో మార్కెట్ పాలెం, రాజేశ్వరిదేవి కాలనీల్లో ఉన్న వాటర్ ట్యాంకులకు పైపు లైన్ల మరమతులు చేసి వినియోగంలోకి తీసుకువస్తామన్నారు. మరో మూడు వాటర్ ట్యాంకులను నూతనంగా నిర్మించామని అవి పూర్తి స్థాయిలో ప్రజలకు నీరందిస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉదయం 5 గంటలకు మంచినీటిని ట్యాంకుల ద్వారా విడుదల చేస్తారన్నారు. ఎవరైనా తాగునీటిని వృధాగా వినియోగించినా,



బట్టలు, పశువులను, వాహనాలను శుభ్రం చేసుకోవడం వంటివి చేస్తే వారి ఇంటి మంచినీటి పైపులైన్ కనెక్షన్ బంద్ చేసి, వారిపై చర్యలు తీసుకోవాలని పంచాయతీ అధికారులకు సూచించారు. మండలంలో ఉన్న పలు వాటర్ ట్యాంకు ఎక్కేందుకు ఏర్పాటు చేసిన మెట్లు శిథిలమయ్యాయని వాటిని తొలగించి నూతనంగా మెట్లు నిర్మిస్తామన్నారు. ప్రతీ 15 రోజులకోసారి మంచినీటి ట్యాంకును శుభ్ర పరచాలని అందుకు పంచాయతీ అధికారులకు సూచనలిస్తామన్నారు. నెహ్రూ నగర్ లో శిథిలమైన వాటర్ ట్యాంక్ గాలి వీస్తే అటు ఇటు ఊగుతుందని, దానిని పరిశీలించాలని డిపిఓ కృష్ణకుమారిని గ్రామ సర్పంచ్ జల్లి బాలరాజు కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ సిహెచ్ఎస్ వి. కృష్ణారావు, డి.ఈ. ఎ.పద్మనాభం, గ్రామ సర్పంచి జల్లి బాలరాజు, వార్డు సభ్యుడు ఆకెళ్ల సూరిబాబు, పంచాయతీ కార్యదర్శులు ఆర్. వై. చంటి, జి.జి.వి.కె.కుమార్ లు పాల్గొన్నారు.

# పిఎంఇజిపి ద్వారా స్వయం ఉపాధి, ఉద్యోగ కల్పన.

కాకినాడ సిటీ, నవంబర్ 30,( ప్రభాతవార్త) : ప్రధాన మంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ స్కీమ్ ద్వారా తాము ఉపాధి పొందుతూ మరికొంతమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అవకాశం కలుగుతుంది కాకినాడ జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ టి.మురళి పేర్కొన్నారు.నగరంలో ఒకటవ వార్డు స్థానిక వైద్య నగర్ లో నూతనంగా స్థాపించిన శశి ఫ్యాషన్స్ ఎంబ్రాయిడరీ వర్క యూనిట్ ను, బుధవారం ఉదయం బ్యాంకు ఆఫ్ ఇండియా సూర్యారావు పేట కాకినాడ బ్రాంచ్ మేనేజర్ వి.లోకేశ్వరరావుతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎం మురళి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ స్కీమ్, ద్వారా చిన్న, మద్య తరగతి పరిశ్రమల స్థాపనకు చాలా అవకాశాలు ఉన్నాయని, పరిశ్రమలు బ్యాంకు లోను ద్వారా పరిశ్రమల నెలకొల్పి ప్రభుత్వ రాయితీలు సైతం



పొందవచ్చునని, సూక్ష్మ, మద్య తరగతి పరిశ్రమలు స్థాపించటం ద్వారా వారు అభివృద్ధి చెందుతూ మరికొంతమందికి ఉపాధి కల్పించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో శశి ఫ్యాషన్స్ యాజమాన్యం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హాల్ నిర్మాణం కు స్థలం కేటాయించిన వ్యక్తి జ్యోతుల నెహ్రూ

జగ్గంపేట నవంబర్ 30 ప్రభాతవార్త : జగ్గంపేట గోకవరం రోడ్ లోని మోడల్ డిగ్రీ కాలేజీ పక్కన జగ్గంపేట నియోజకవర్గ క్రైస్తవ కమ్యూనిటీ హాల్ నిర్మాణం శంకుస్థాపన చేయడం ఈ కార్యక్రమంలో జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వీరికి కోప్సన్ సభ్యులు జాన్ వెస్లీ, దైవ ప్రసంగకులు సుదర్శన్ సన్మానించి మూమెంట్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్వీఎస్ అప్పలరాజు మాట్లాడుతూ ఈ క్రైస్తవ కమ్యూనిటీ హాల్ వలన క్రైస్తవ సోదరులకు ఎంతో ఉపయోగపడుతుందని దీనికి గత ప్రభుత్వంలో ఒక ఎకరం స్థలం 50 లక్షల గ్రాంటు సాంక్షన్ చేయడం టెండర్ పిలవడం ఎన్నికల కోడ్ రావడంతో ఆగిపోయిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్



అప్పలరాజు , మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం కొత్తకొండ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆకాశంలో నిత్యావసర ధరలు.. టీడీపీ

అమలాపురం, నవంబరు30,ప్రభాతవార్త : అమలాపురం పట్టణం 29 వ వార్డులో జిల్లా మహిళా అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన తెలుగు మహిళ మాటామంతి కార్యక్రమానికి అమలాపురం ఇంచార్జ్ అయితాబత్తుల ఆనందరావు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు.మూడు సంవత్సరాల క్రితం ఉన్న నిత్యావసర ధరలు ఇప్పుడు ఉన్న ధరల్లో చాలా వ్యత్యాసం ఉందని విపరీతంగా ధరలు పెరిగాయని, గ్యాస్,పెట్రోలు, విద్యుత్ చార్జీల మోత సామాన్యుడుకి భారంగా మారిందని దీనికి కారణం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని విమర్శించారు.రాష్ట్ర అభివృద్ధి పై దృష్టి పెట్టకుండా ప్రజలపై భారాన్ని మోపే విధంగా పాలన కొనసాగిస్తున్నారని ఒక చేత్తో పథకాలు ఇచ్చి రెండో చేత్తో లాగేసుకుంటున్నారని దీనిని ప్రజలంతా గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల లో తగిన విధంగా బుద్ధి చెప్పడానికి సిద్దంగా ఉన్నారని అన్నారు. అమ్మ ఒడి ఎంతమంది పిల్లలుంటే అందరికి ఇస్తామని ఇప్పుడు ఒకరికే పరిమితం చేసారని,ఒక్క రాజధాని కట్టడం చేతకాని ముఖ్యమంత్రి మూడు రాజధానులని కబుర్లు



చెబుతున్నారని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి అధికారి జయవెంకటలక్ష్మి, రాష్ట్ర మహిళా మీడియా కో ఆర్డినేటర్ మాకిరెడ్డి వి.ఎన్.ఎస్.పూర్ణిమ,రాష్ట్ర సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మద్దుల అను రాజేశ్వరి, మహిళా అధ్యక్షురాలు గెల్లా మీనాకుమారి, అమలాపురం రూరల్ మహిళా అధ్యక్షురాలు యనమదల లక్ష్మి,గెద్దాడ సత్యవాణి,బోడా సీత ,అప్పారి సుశీల వార్డు మహిళలుపాల్గొన్నారు.

# ఐక్య క్రిస్మస్ వేడుకలో పాల్గొన్న మరోతి శివ గణేష్

జగ్గంపేట నవంబర్ 30 ప్రభాతవార్త : జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట నందు రూసా గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ప్రక్కన క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ స్థలమునందు జగ్గంపేట మండలం పాస్టర్ సమైక్య క్రిస్మస్ కార్యక్రమంలో పాల్గొన్న శివ గణేష్ సభను ఉద్దేశించి మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గం లోని యావన్మంది దైవజనులకు (పాస్టర్స్) మరియు క్రైస్తవ సోదర సోదరీమణులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. పాస్టర్లు పౌరులను సక్రమ మార్గంలో నడిపించే సామాజిక డాక్టర్లని కొనియాడారు. మాజీ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంగనాథ్ మిశ్రా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎస్సీ ఎస్టీ కమిషన్కు సంబంధించి సమర్పించిన రిపోర్టు ఆధారంగా ఎస్సీ ఎస్టీలు క్రైస్తవ్యం స్వీకరించినా వారిని ఎస్సీ ఎస్టీలు గానే పరిగణించాలనే నినాదంతో పోరాటం చేయవలసిన బాధ్యత ప్రతి క్రైస్తవ పౌరుడు మీద ఉందని గుర్తు చేశారు. ఈ అంశానికి సంబంధించి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ క్రైస్తవులకు అనుకూలంగా ఉంటుందని భరోసానిచ్చారు.శివ గణేష్ ను దైవజనులు శాలువాతో సత్కరించి దేవుని వాక్యము తో కూడిన



షీల్డ్ మరియు మహా పవిత్ర గ్రంథం బైబిల్ ను బహుకరించి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ వత్సవాయి సత్యనారాయణ రాజు, అవసరాల వెంకటాచల సుధాకర్, డాక్టర్ నక్క సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కోనసీమ లో జనసేన ఆక్వా ఆక్రందన

అమలాపురం, నవంబరు30,ప్రభాతవార్త : రాష్ట్ర ప్రధాన ఆర్థిక వనరుల్లో ఒకటైన ఆక్వా రంగాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ బిఆర్ అంబెడ్కర్ కోనసీమ జిల్లా జనసేన పార్టీ ఆద్వర్యంలో అమలాపురం లో ఆక్వా రైతాంగం తో కలిసి పెద్ద ఎత్తున ర్యాలీ, ఆందోళన నిర్వహించారు.ఆక్వా రైతు ఆక్రందన పేరుతో చేపట్టిన ఈ ఆందోళనకు జిల్లా నలుమూలల నుంచి కార్యకర్తలు, నాయకులు, రైతులు తరలిరాగా నియోజక వర్గంలో రెండు వర్గాలు ఇందులో పాల్గొనడం మరింత ఊపు తెచ్చింది.స్థానిక గడియార స్థభం సెంటర్ నుంచి పాదయాత్ర గా కలెక్టరేట్ కి చేరుకున్నారు. కలెక్టరేట్ ఎదుట తమ డిమాండ్ లపై పెద్ద ఎత్తున ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు.జె టాక్స్ పేరుతో రొయ్యి ఎగుమతి దారులకు, ఫీడ్ ఉత్పత్తులు కంపెనీలతో కుమ్మక్కై రైతులకు అన్యాయం చేస్తున్నారని ప్రభుత్వం పై ఆరోపించారు.ఆక్వా రైతులకు న్యాయం జరిగే వరకు తాము అండగా వుంటామని, అవసరమైతే తమ అదినేత పవన్ కళ్యాణ్ కూడా ఈ ఆందోళనలో పాల్గొంటారన్నారు.రొయ్యలకు గిట్టుబాటు ధర కల్పించాలని, చెరువులకు విద్యుత్ సబ్సిడీ ఇవ్వాలని కోరుతూ ఆక్వా రైతుల ర్యాలీ చేశారు. జనసేన జెండాలు, ప్ల కార్డులు ఈ ర్యాలీ లో



ప్రదర్శించారు. రొయ్యల రైతులకు విద్యుత్ సబ్సిడీతో పాటు గిట్టుబాటు ధర కల్పించాలని, రొయ్యల మేత ధరలు తగ్గించడంతో పాటు ఆక్వా రైతుల సమస్యలు పరిష్కరించాలని రైతులు డిమాండ్ చేశారు. రొయ్యల కొనుగోలు దారులు సిండికేట్ అయ్యి రొయ్యల ధరలు తగ్గించకుండా చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు.నియోజకవర్గ ఇన్ చార్చి శెట్టిబత్తుల రాజబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ పార్లమెంట్ ఇన్ ఛార్జ్ డిఎంఆర్ శేఖర్, జిల్లా నాయకులు పంతం నానాజీ, కొత్తపేట ఇంచార్జ్ బండారు శ్రీనివాస్, ముమ్మిడివరం ఇంచార్జ్ పితాని బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కలక్టరేట్ లో డిమాండ్ లపై వినతిపత్రం సమర్పించారు.

# పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమం

పెదపూడి, నవంబర్ 30, ప్రభాతవార్త: పెదపూడి మండలం లోని పది రెవెన్యూ గ్రామాలు, రాజమహేంద్రవరం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలో ఏడు రెవెన్యూ గ్రామాలు, కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలో కలపబడ్డాయి. అయితే దీనిపై పెదపూడి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ అధికారుల ఆధ్వర్యంలో ఈ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ప్లానింగ్ అధికారి వి శ్రీనివాస్, అసిస్టెంట్ ప్లానింగ్ అధికారులు కె.వి కృష్ణారావు, వి వెంకటకృష్ణ సంబంధిత అధికారులు పంచాయతీ కార్యదర్శులకు సూచనలు చేశారు. అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ద్వారా కలిగే ప్రయోజనాలు, విధివిధానాలు, భవన నిర్మాణ అనుమతి,



మంజూరు కోసం అవలంబించాల్సిన సాఫ్ట్వేర్, ఆదాయ వనరుల అభివృద్ధి తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

# నెంబర్ గుండు ఆటపై పోలీసులు దాడి -ఏడుగురు వ్యక్తులు అరెస్ట్

జగ్గంపేట నవంబర్ 30 ప్రభాతవార్త : కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి వేడుకల్లో భాగంగా నిర్వహించిన జాతర కార్యక్రమంలో నెంబర్ గుండాట నిర్వహిస్తున్నట్లు జగ్గంపేట ఎస్సై రఘునాధరావుకు వచ్చిన సమాచారం మేరకు ఎస్సై టీ.రఘునాధరావు తమ సిబ్బందితో కాట్రావులపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న నెంబర్ గుండాటపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో నెంబర్ గుండాట నిర్వాహకులు ఏడుగురిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి 4700 రూపాయల నగదు తో పాటు ఆట సామాగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రఘునాధ రావు తెలిపారు. నిర్వాహకులు ఏడుగురుపై కేసులు నమోదు చేయడం జరిగిందని, రేపు ఉదయం వారిని కోర్టులో హాజరు పరచడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

